RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 304 పేజీలు - 04 వెల - 05/- శనివారం 13 జూలై 2024

# మాజీ సీఎం జగన్ పై కేసు నమోదు

-రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ పై కేసు నమోదు.

-ఏ3గా జగన్ పేరును పేర్కొన్న పోలీసులు.

-ఏ1గా సునీల్, ఏ2గా సీతారామాంజనేయులు.




ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:
మాజీ సీఎం జగన్ పై కేసు నమోదయింది. ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ పెట్టిన ఘటనలో ఈ కేసును నమోదు చేశారు. సెక్షన్ 120బీ, 166, 167, 197, 307, 326, 465, 508 (34) కింద కేసు నమోదు చేశారు. రఘురామకృష్ణరాజు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గుంటూరు జిల్లా నగరంపాలెం పీఎస్ లో కేసు నమోదయింది. కస్టడీ సమయంలో తనపై హత్యాయత్నం చేశారని రఘురాజు తన పిటిషన్ లో ఆరోపించారు. ఈ కేసులో జగన్ ను ఏ3గా పోలీసులు పేర్కొన్నారు. ఏ1గా సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్, ఏ2గా ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులు, ఏ4గా విజయపాల్, ఏ5గా డాక్టర్ ప్రభావతిలను చేర్చారు. వీరితో పాటు మరికొందరి పేర్లను పోలీసులు ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు.

2021 మే 14 జరిగిన ఘటనపై నిన్న రఘురామరాజు ఫిర్యాదు చేశారు. జగన్ ఒత్తిడి మేరకే తనను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన పేర్కొన్నారు. కస్టడీలో తనను హింసించారని... తనకు బైపాస్ సర్జరీ జరిగిందని చెప్పినప్పటికీ, తన ఛాతీపై కూర్చొని తనను చంపడానికి యత్నించారని తెలిపారు. ఫోన్ పాస్ వర్డ్ చెప్పాలని ఇష్టం వచ్చినట్టు కొట్టారని చెప్పారు. తనకు చికిత్స చేసిన జీజీహెచ్ డాక్టర్ ప్రభావతిపై కూడా ఆయన ఫిర్యాదు చేశారు. పోలీసుల ఒత్తిడితో తప్పుడు మెడికల్ రిపోర్టులు ఇచ్చారని ఆరోపించారు. జగన్ ను విమర్శిస్తే చంపుతామని సీఐడీ మాజీ డీజీ సునీల్ కుమార్ బెదిరించారని చెప్పారు.



# రోడ్ల మరమ్మత్తులు చేపట్టండి

- ◆వైసీపీ ప్రభుత్వం లో రోడ్లపై
- ◆గుంతలుపూడ్చలేదు...
- ◆కాంట్రాక్టర్లకు బిల్లులూ ఇవ్వలేదు.!
- ◆గత ప్రభుత్వ తీరుతో కాంట్రాక్టర్లూ
- ◆ముందుకు రావడం లేదు.
- ◆గుంతలు పూడ్చేందుకు తక్షణం
- ◆రూ.300 కోట్లు అవసరం.
- ◆ఆర్ అండ్ బి సమీక్షలో ముఖ్యమంత్రికి
- ◆వివరించిన అధికారులు.
- ◆అత్యవసర పనులకు వెంటనే టెండర్లు
- ◆పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశం.
- ◆రోడ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీపై
- ◆అధికారులు, ఐఐటి ప్రొఫెసర్లతో
- ◆ముఖ్యమంత్రి సమీక్ష.

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 12

రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, దీంతో వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారని సీఎం అన్నారు. ఈ పరిస్థితిని మార్చే పనులు మొదలు కావాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల దుస్థితి, నిధుల అవసరం, ప్రస్తుతం ఉన్న సమస్యలపై సీఎంకు అధికారులు వివరించారు. నాడు రోడ్ల మరమ్మతులపై కనీస మొత్తంలో కూడా నిధులు ఖర్చు చేయలేదని సీఎంకు అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లు కూడా నేడు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. రాష్ట్రంలో 4,151 కిలోమీటర్ల మేర రోడ్లపై పాత్ హోల్స్ (గుంతలు) సమస్య ఉందని అధికారులు వివరించారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కిలోమీటర్లు మేర ఉన్నాయని సిఎంకు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. వీటి కోసం కనీసం రూ.300 కోట్ల నిధులు అవసరం అని తెలిపారు. పాత్ హోల్స్ పూడ్చే పనులు వెంటనే చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అత్యంవసరంగా బాగు చేయాల్సిన రోడ్లపైనా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. వెంటనే టెండర్లు పిలిచి అత్యవసర పనులు చేపట్టాలని ఆదేశించారు.

సాంకేతిక అంశాలపై నిపుణులతో చర్చ

రోడ్ల మరమ్మతులు, నిర్మాణంలో కొత్త, మెరుగైన సాంకేతికతను వినియోగించే విషయంపై సమీక్షలో చర్చించారు. తిరుపతి ఐఐటి, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, ప్రభుత్వ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో, మన్నిక ఉండేలా రోడ్ల నిర్మాణానికి జరిగిన పరిశోధనల వివరాలను సమీక్షలో సీఎంకు తెలిపారు. సాంప్రదాయ పద్దతిలో కాకుండా పలు రకాల మెటీరియల్స్ ఉపయోగించి రోడ్ల నిర్మాణం చేపడితే కలిగే ప్రయోజనాలపై చర్చించారు. నేల తీరు, ట్రాఫిక్ రద్దీ, వర్షాలను దృష్టిలో పెట్టుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. వర్షాకాలంలో కూడా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టే సాంకేతికపైనా నిపుణులు సాధ్యాసాధ్యాలను వివరించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డికి షాక్..

ప్రధాన అనుచరుడితో పాటు పలువురు వైసీపీకి రాజీనామా.!

-పులిచెర్ల ఎంపీటీసీ మురళీధర్ రాజీనామా.

-ఆయనతో పాటు పలువురు ఎంపీటీసీలు, సర్పంచుల రాజీనామా.

-వైసీపీ ఓటమితో మారిపోతున్న పరిస్థితులు.



ఆంధ్ర ప్రగతి పుంగనూరు జూలై 12:
ఏపీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించి, వైసీపీ ఘోర పరాభవాన్ని చవిచూడడంతో రాష్ట్రంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక రేంజ్ లో అధికారాన్ని చెలాయించారు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తానని కూడా ఆయన ఛాలెంజ్ చేశారు. దానికి తగ్గట్టుగానే ఆయన ఎన్నో ప్రయత్నాలు చేశారు.అయితే, పరిస్థితి తారుమారయింది. తన నియోజకవర్గం పుంగనూరులో అడుగుపెట్టేందుకు కూడా పెద్దిరెడ్డి ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. తాజాగా పెద్దిరెడ్డికి మరో షాక్ తగిలింది. ఆయన ప్రధాన అనుచరుడు పులిచెర్ల జడ్పీటీసీ మురళీధర్ వైసీపీకి, జెడ్పీటీసీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు పులిచెర్ల వైసీపీ ఎంపీపీలు రాశి ప్రసాద్, ఈశ్వరి గోవర్ధన్, మరో నలుగురు ఎంపీటీసీలు, ఏడుగురు సర్పంచులు రాజీనామా చేశారు.



# మాజీ సీఎం జగన్ కు బిగ్ షాక్..

## టిడిపిలో చేరేందుకు ఎమ్మెల్సీలు సిద్ధం.!

2లో

# ఏపీ లో తీర ప్రాంత కోత పై ప్రత్యేక దృష్టి.!


-తీర ప్రాంత నిర్వహణపై ఎన్.సి.సి.ఆర్. రూపొందించిన ప్రణాళిక విడుదల చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్.

-తీర ప్రాంత నిర్వహణకు ఎన్.సి.సి.ఆర్., ఏపీసీజడ్ఎంఏల మధ్య అవగాహన ఒప్పందం.

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:
రాష్ట్రానికి 973 కి.మీ.కిపైగా ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం ఒక వరం... తీర ప్రాంత సంరక్షణ, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో సముద్రపు కోత అనే ఆందోళన కలిగిస్తోందని, కోత ప్రమాదాన్ని నివారించే%శీ%దుకు ప్రత్యేక దృష్టిపెడుతున్నామన్నారు. ఇటీవల ఉప్పాడ తీరంలో కోతపై సమీక్షించి నిపుణులతో చర్చించామనీ, రాష్ట్రంలోని తీరం వెంబడి కోత సమస్య ఎక్కడెక్కడ ఉంది, రక్షణ చర్యల గురించి అధ్యయనం చేయాలని ఆదేశాలిచ్చామని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి తన నివాసంలో తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికను విడుదల చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టర్ రీసెర్చ్ (ఎన్.సి.సి.ఆర్.) నిపుణులు ఈ ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళిక తీర ప్రాంతంలో తీర ప్రాంతాల కోత, కెరటాల శక్తి తగ్గింపుతోపాటు కోత, కెరటాల తీవ్రత నుంచి వచ్చే ప్రమాదాలను తగ్గించేందుకూ ఉపయోగపడుతుందని ఎన్.సి.సి.ఆర్. నిపుణులు తెలిపారు. కొత్త ఓడ రేవులు, ఫిషింగ్ హార్బర్లు లాంటి వాటి కోసం అనువైన ప్రదేశాలు ఎంచుకోవడానికి ఈ ప్రణాళిక దోహదపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమక్షంలో ఎన్.సి.సి.ఆర్., ఆంధ్ర ప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీలు అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సమావేశంలో పీసీబీ సభ్య కార్యదర్శి శ్రీ బి.శ్రీధర్, అటవీ శాఖ ఉన్నతాధికారులు శ్రీ శరవణన్, డా.పి.వి.చలపతిరావు, ఎన్.సి.సి.ఆర్. శాస్త్రవేత్తలు డా.ఎం.వి.రమణమూర్తి, శ్రీ వి.రామనాథన్ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్షు శుక్లా.!



-2013 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి హిమాన్షు శుక్లా.

-హిమాన్షు శుక్లాకు ఘన స్వాగతం పలికిన ఐ అండ్ పీఆర్ అధికారులు.

-సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న హిమాన్షు శుక్లా.

2లో

# అమరావతికి కేసుల గ్రహణం..

## రాజధాని నిర్మాణం సాధ్యం అయ్యేనా.?

2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## అమరావతికి కేసుల గ్రహణం..

# రాజధాని నిర్మాణం సాధ్యం అయ్యేనా.?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:
ఏపీ రాజధాని అమరావతిని పరుగులు పెట్టించాలని ప్రస్తుత కూటమి సర్కారు ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. వచ్చీరావడంతోనే సీఎం చంద్రబాబు అమరావతిలో పర్యటించి..ఏయే పనులు ఏ స్థితిలో నిలిచిపోయాయో.. వాటిని పునరుద్ధరించేందుకు ఎంత సొమ్ము అవసరం అవుతుందో కూడా లెక్కగట్టారు. గత జగన్ ప్రభుత్వంలో ధ్వంసమైన అమరావతిని పట్టాలెక్కించేందుకు వడివడిగా అడుగులు వేయాలని కూడా నిర్ణయించుకున్నారు. అమరావతి బాధ్యతలను మంత్రి నారాయణకు కూడా అప్పగించారు.



ఇంత వరకు బాగానే ఉంది. రైతులు కూడా సహకరించేందుకు రెడీగానే ఉన్నారు. కానీ, సమస్య ఇప్పుడు మరో రూపంలో తెరమీదికి వచ్చింది. గత వారం రోజులుగా అమరావతిపై అధ్యయనం చేసిన ప్రభుత్వ యంత్రాంగాలు.. అమరావతికి ఎదురు కానున్న కేసుల చిక్కులను.. చంద్రబాబు ముందు పెట్టారు. రాజధానిపై నమోదైన కేసులు.. పెండింగుల వివరాలు.. ఏయే కోర్టుల్లో ఎన్నెన్నికేసులు ఉన్నాయని అనే సంపూర్ణ సమాచారాన్ని వారు బాబుకు వివరించారు. వీటిని పరిష్కరించుకుని ముందుకు సాగితే.. తప్ప అమరావతి నిర్మాణంలో అడుగులు పడే అవకాశం లేదని కూడా వారు వెల్లడించడం గమనార్హం.
సుప్రీం, హైకోర్టు సహా.. స్థానిక కోర్టుల్లో మొత్తం 100కుపైగా కేసులు ఉన్నాయి. సుప్రీం కోర్టులో ఆరు కేసులు, హైకోర్టులో ఒకటి విచారణ దశలో ఉన్నాయి.రైతులు వ్యక్తిగతంగా అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా 100కుపైగా కేసులు దాఖలు చేశారు. వీటిని వెనక్కి తీసుకోవాల్సి ఉంది. కానీ, దీనికి కూడా సమయం పడుతోంది. కొందరు రైతులు.. తమకు ఇవ్వాల్సిన సొమ్ము ఇస్తే తప్ప.. వెనక్కి తీసుకునేది లేదని చెబుతున్నారు.
మాస్టర్ ప్లానుకు విరుద్ధంగా ఆర్-5 జోన్ ఏర్పాటు చేయడంపై రైతులు కోర్టును ఆశ్రయించారు. మాస్టర్ ప్లాన్ లో మార్పులేమీ ఉండవని చంద్రబాబు ప్రకటించారు. ఈ విషయాన్ని కూడా కోర్టుకు చెప్పి.. ఒప్పించి.. ముందుకు సాగాలి. అయితే.. ఇక్కడే అసలు చిక్కు ఉంది. ఇక్కడ ఇళ్ల స్థలాలు పొందిన పేదలతో వైసీపీ తెరవెనుక ఉండి.. కోర్టుల్లో కేసులు వేయించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇక, మూడు రాజధానుల అంశంపై సుప్రీం కోర్టులో కేసు ఉంది. దీనిని వెనక్కి తీసుకున్నా.. వైసీపీ కౌంటర్ వేసే ఛాన్స్ ఉందని అధికారులు చెబుతున్నారు.
భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు సమయానికి ఇవ్వలేదని మరో పిటిషన్ కూడా సుప్రీంకోర్టులో పెండింగులో ఉండడం గమనార్హం. వీటన్నింటినీ పరిష్కరించాల్సి ఉంది. దీనికే కొన్ని వేల కోట్లు అవసరమని అధికారులు చెబుతున్నారు.
ల్యాండ్ పూలింగ్ కు కొంత మంది రైతులు సహకరించలేదు. ఉండవల్లి, పెనుమాక, నిడమర్రు, నవులూరు వంటి ప్రాంతాల్లో 1,197 ఎకరాల భూ సేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను వైసిపి ప్రభుత్వం 2023లో వెనక్కు తీసుకుంది. ఇది మరింతగా బాబు సర్కారుకు చిక్కులు తెస్తోంది. సో మొత్తంగా ఇవన్నీ పరిష్కారం అయి.. అమరావతి పట్టాలెక్కేందుకు సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు.

## ఏపీ సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హిమాన్షు శుక్లా.!

ఆంధ్ర ప్రదేశ్ అమరావతి జూలై 12:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ గా 2013 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి శ్రీ. హిమాన్షు శుక్లా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ లోని ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండవ అంతస్తులోని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రధాన కార్యాలయంలో మధ్యాహ్నం 3 గం.లకు ఆయన డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం హిమాన్షు శుక్లా ఐ అండ్ పీఆర్ అధికారులతో సమావేశమై శాఖాపరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమాచార, పౌర సంబంధాల శాఖకు డైరెక్టర్ గా రావడం ఆనందంగా ఉందన్నారు.అంతకుముందు ఐ అండ్ పీఆర్ (సమాచార పౌర సంబంధాల శాఖ) అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హిమాన్షు శుక్లాకు ఘనస్వాగతం పలికారు. బాధ్యతల స్వీకరణ అనంతరం పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి ఎల్.స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు పి.కిరణ్ కుమార్, శ్రీమతి. తేళ్ల కస్తూరి, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ ఓ.మధుసూధన, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్లు సి.వి. కృష్ణారెడ్డి, నాగరాజు, అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.భాస్కర్ నారాయణ, జీవీ. ప్రసాద్, వెంకటరాజు గౌడ్, ఎఫ్ డీసీ జనరల్ మేనేజర్ శేష సాయి, ఐ అండ్ పీఆర్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ కు బిగ్ షాక్.. టిడిపిలో చేరేందుకు ఎమ్మెల్సీలు సిద్ధం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12: త్వరలోనే జగన్ రెడ్డికి బిగ్ షాక్ తగలబోతుందా? పలువురు ఎమ్మెల్సీలు వైసీపీని వీడెందుకు రెడీ అవుతున్నారా? ఈమేరకు టీడీపీలో చేరుతామంటూ ఆ పార్టీ నేతలకు వర్తమానం పంపుతున్నారా%ొ%?అంటే అవుననే సమాధానం వస్తోంది.ఇప్పటికే ఐదుగురు వైసీపీ ఎమ్మెల్సీలు టీడీపీ నేతలను కలిసి పార్టీలో చేరుతామని తెలిపారు. ఈ క్రమంలోనే శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా వైసీపీలో తమకు ఎదురైన అవమానాలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. పవర్ లో ఉన్నంత కాలం జగన్ కలిసి మాట్లాడింది లేదని, తమకు ఎమ్మెల్సీ ఇవ్వడమే ఎక్కువ అన్నట్లుగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల్లో ఘోర పరాజయంతోనే ఎమ్మెల్సీలను జగన్ పిలిచి మాట్లాడారు తప్పితే, అధికారం దక్కితే తమకు జగన్ నుంచి పిలుపు వచ్చి ఉండేది కాదని జకియా ఖానం చెప్పినట్లుగా తెలుస్తోంది. ఆమె మాట్లాడిన విధానం చూస్తే వైసీపీలో కొనసాగే పరిస్థితి లేదని, టీడీపీలో చేరేందుకు సంకేతాలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. మరో వైసీపీ ఎమ్మెల్సీ ఫరూక్ ను కలిశారని ,మంత్రి అపాయింట్ మెంట్ ఇస్తే మరో ఎమ్మెల్సీ కూడా కలుస్తానని చెప్పినట్లుగా సమాచారం. త్వరలోనే ఐదుగురు ఎమ్మెల్సీలు టీడీపీలో చేరేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం.
జగన్ రెడ్డి మాత్రం మండలిలో తమకున్న బలంతో కూటమి సర్కార్ ను ఇరుకున పెట్టాలనుకున్నారు కానీ, వైసీపీ ఎమ్మెల్సీలు ఇలా ఒక్కొక్కరుగా టీడీపీలో చేరేందుకు ప్రయత్నిస్తుండటంతో జగన్ ఆశలన్నీ అడియాశలు అయ్యేలాగే కనిపిస్తున్నాయి.

## మోదీ అంటేనే మోసం

### పదేళ్లుగా ఏపీకి దగా చేస్తున్నారు
### పీసీసీ అధినేత్రి షర్మిల



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:
నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు వందల కోట్లు వచ్చి ఆదుకున్నారని, కానీ, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. మేం మోదీతో మాట్లాడతాం... ప్రైవేటీకరణ కాకుండా ఒప్పిస్తాం అని ఇప్పుడు టీడీపీ వాళ్లు మాట్లాడుతున్నారని... మరి మోదీ ఒప్పుకోకపోతే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారా? అని షర్మిల టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు."ఏ మోదీతో మాట్లాడతారు? మోదీ మనల్ని పది సంవత్సరాలుగా మోసం చేస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని మోదీ 2014లో తిరుపతిలో మాటివ్వలేదా? ఈ పదేళ్లలో మోదీ ఒక్క వాగ్దానమైనా నిలబెట్టుకోగలిగారా?ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోర్టులు, రాజధాని... ఇలా ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా? మరి అదే మోదీ మీద మాకు నమ్మకం ఉంది... ఆదుకుంటారు అని టీడీపీ వాళ్లు చెబుతున్నారు... అలాంటి మోదీ చేతుల్లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను పెట్టడం దారుణం. జగన్ గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ రాజశేఖర్ రెడ్డి గారికి ఇష్టమైన ప్రాజెక్ట్ అని తెలిసి కూడా, ఆ ప్లాంట్ ను కాపాడేందుకు ఒక్క చర్య కూడా తీసుకోలేదు. స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందని ఆయా సంఘాలు వచ్చి జగన్ ను కలిస్తే... అయ్యో, నష్టాల్లో ఉందా అని జగన్ అన్నారే తప్ప, చేసిందేమీ లేదు. ఇప్పుడు చంద్రబాబు తన వాళ్లతో గందరగోళం సృష్టించే ప్రకటనలు ఇప్పిస్తున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు మాట్లాడాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు ఢిల్లీలో కూటమి పెద్దలందరితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయబోవడం లేదు అని చెప్పాలి... తద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో నమ్మకం కలిగించాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## బాలిక వాసంతి కేసులో సంచలన నిజాలు వెలుగులోకి.!

ఆంధ్ర ప్రగతి ఉత్సవాలు జులై 12:
ఆంధ్ర ప్రదేశ్ లోని నంద్యాల జిల్లాలో పగిడ్యాల మండలంలో ఉన్న ఎల్లాల గ్రామంలో 3వ తరగతి బాలికను 7వ తరగతి చదువుతున్న బాలురు హత్యాచారం చేసిన సంగతి తెలిసిందే.చిన్న మద్దిలేటి, సుజాత దంపతుల కుమార్తె వాసంతి.. జూలై 7న ఆడుకోడానికి స్నేహితులతో కలిసి ముచ్చుమర్రిలో ఉన్న పార్క్ కి వెళ్ళింది. అయితే పార్క్ లో ఒంటరిగా ఆడుకుంటున్న వాసంతిని ముగ్గురు బాలురు వచ్చి కాలువ వద్దకు తీసుకెళ్లి అత్యాచారం చేశారు. ఎక్కడ ఇంట్లో చెప్తే తాము దొరికిపోతామేమో అన్న భయంతో వాసంతిని గొంతు నులిమి చంపేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసులు మొదట మిస్సింగ్ కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.
అనంతరం బాలురుని అదుపులోకి తీసుకుని విచారించగా కృష్ణా నదిలో పడేసినట్లు వెల్లడించారు. పోలీసులు, గజ ఈతగాళ్ల సాయంతో బాలిక




మృతదేహం ఆచూకీ కోసం వెతుకుతున్నారు. ఘటన జరిగి 5 రోజులు అవుతున్నా ఇంకా బాలిక ఆచూకీ దొరకలేదు. ఈ క్రమంలో పోలీసులకు అనుమానం వచ్చి మరోసారి నిందితులను విచారించారు. దీంతో నిందితులు నదిలో పడేయలేదని.. ఒక చోట పూడ్చిపెట్టామని వెల్లడించారు. పగిడ్యాల మండలంలోని స్మశానంలో పూడ్చిపెట్టామని చెప్పడంతో పోలీసులు నిందితులను స్పాట్ కి తీసుకెళ్లి వెతికారు. అక్కడ వెతికినప్పటికీ బాలిక మృతదేహం లభించలేదు. దీంతో నిందితులు మరో స్పాట్ చూపించగా అక్కడికి వెళ్లి వెతికారు. నిందితులు ఎక్కడ పూడ్చిపెట్టారో కరెక్ట్ గా చెప్పడం లేదో లేక చెప్పలేకపోతున్నారో గానీ వాళ్ళు చెప్పిన చోట మాత్రం బాలిక మృతదేహం కనబడడం లేదు. ముచ్చుమర్రి శివారు ప్రాంతంలో ఒక ప్రదేశంలో జేసీబీతో చెట్లను తొలగించారు. నిందితులు చూపించిన రెండు ప్రదేశాల్లో చెట్లను తొలగించారు. గుబురు ప్రాంతంలో చెట్ల దగ్గర ఏమైనా పూడ్చి ఉండవచ్చునన్న ఉద్దేశంతో జేసీబీతో చెట్లను తొలగించారు. అయినప్పటికీ బాలిక ఆచూకీ లభించలేదు. ముచ్చుమర్రి, పగిడ్యాల, కొణిదెల గ్రామాల్లో నిందితులకు పోలీసులు ముసుగు వేసి తిప్పుతున్నారు. ఎక్కడ పాతిపెట్టారో.. పాతిపెట్టిన ప్రదేశాలకు తీసుకెళ్లి బాలిక ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. మొదట నదిలో పడేశామని.. ఇప్పుడు పూడ్చిపెట్టామని చెబుతున్నారు. దీంతో పోలీసులకు పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# చెత్తతో సంపద సృష్టిద్దాం

### సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష
### ప్రతి రోజూ రెండు సార్లు చెత్త సేకరిద్దాం
### పిఠాపురంలో పైలెట్ ప్రాజెక్టు

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:
నదులను దైవ స్వరూపాలుగా కొలవడం మన సంప్రదాయం, గోమాతను పూజిస్తుంటాం, కానీ వాటి సంరక్షణకు చర్యలు తీసుకోబోమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పూజలు చేయడంతో పాటు వాటిని పవిత్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఈమేరకు శుక్రవారం పంచాయతీరాజ్ కార్యాలయంలో పవన్ కల్యాణ్ అధికారులతో భేటీ అయ్యారు. సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై సమీక్ష జరిపారు. అనంతరం ఈ అంశంపై మాట్లాడుతూ.. చెత్త నిర్వహణ విషయంలో ప్రభుత్వపరంగా తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. రోజుకు రెండుసార్లు ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించి, ప్రాసెసింగ్ సెంటర్ కు పంపించే ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.
ఈ విషయంలో ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా చెత్త నిర్వహణ అధ్వానంగా ఉందన్నారు. పంట కాలువలు, నదులను డంపింగ్ యార్డులుగా మార్చేశారని చెప్పారు. చిన్నపాటి నీటి కుంటలు ఉన్నచోటును కూడా చెత్తతో నింపేశారని అన్నారు. నదులకు మొక్కుతూ, దైవంగా కొలుస్తూ మళ్లీ అందులోనే చెత్తను కుమ్మరించడం సరికాదని చెప్పారు. ప్లాస్టిక్ కవర్లను ఎక్కడపడితే అక్కడ పారేయడం వల్ల గోవులు వాటిని తిని చనిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దీనికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ చెప్పారు. లేదంటే భవిష్యత్ తరాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.
పనికిరాని వస్తువులతోనూ సంపద సృష్టించవచ్చని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. ఊడ్చి పడేసిన చెత్త నుంచి కొత్త సంపద సృష్టిస్తామని చెప్పారు. ఇంటింటికీ తిరిగి రోజుకు రెండుసార్లు చెత్తను సేకరించే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆపై దానిని ప్లాంట్ లో ప్రాసెస్ చేసి సంపద సృష్టిస్తామని వివరించారు. తొలుత దీనిని పిఠాపురం నియోజకవర్గంలో ప్రారంభిస్తామని, ఫలితాలు చూసి రాష్ట్రవ్యాప్తంగా విస్తరింపజేస్తామని పేర్కొన్నారు. ప్రజలు కూడా దీనిని బాధ్యతగా తీసుకుని సహకరించాలని కోరారు.
మాస్టర్ ట్రైనర్స్‌ను ముందు రెడీ చేసి.. వాళ్ల ద్వారా రాష్ట్రం మొత్తం శిక్షణ ఇస్తామని పవన్ కల్యాణ్ చెప్పారు. రాష్ట్రంలోని 101 గ్రామ పంచాయతీల్లో చెత్తతో రూ.2600 కోట్ల ఆదాయం సమకూరిందని పవన్ కల్యాణ్ చెప్పారు. రెండున్నర లక్షల మందికి ఉపాధి



లభించిందని తెలిపారు. స్వచ్ఛాంధ్ర ద్వారా దీనిని ప్రజల్లోకి తీసుకెళతామని పేర్కొన్నారు. గ్రామాల్లో రోడ్ల వెంబడి కొబ్బరి చెట్లు పెంచడం ద్వారా కొంత ఆదాయం సమకూర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 13 జూలై 2024

## ఆర్టీసీ ఆదాయం కోసం తోపుడు బండ్లు ఆటో కార్మికుల కడుపు కొట్ట వద్దు: సీపీఎం



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 12:
భారత కమ్యూనిస్ట్ పార్టీ( మార్క్సిస్ట్ )సీ.పీ.ఎం పార్టీ గా ఏపీఎస్ఆర్టీసీ రిజినల్ మేనజర్ రజియా సుల్తానా కి వినతిపత్రంని చిన్న వ్యాపారస్తుల తరుపనసీపీఎంపార్టీపట్టణకార్యదర్శిపుల్లానరసింహలు విధి పత్రం అందించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికలను నమ్ముకున్న కొన్ని సం" నుండి జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ తన ఆదాయం కోసం ఎక్కడ పడితే అక్కడ షాప్ లు నిర్మిస్తుంది ,బస్టాండ్ చూట్టు వందల మంది రోడ్లపై పూలు, పండ్లు ,ఆటోలు ఇలా వ్యాపారం చేస్తున్నారు ,ఇప్పుడు రూమ్ లు వెస్త తోపుడు బండ్లు కార్మికులు, ఆటోకార్మికులు ,స్వీట్ షాప్ కార్మికులు రోడ్డున పడతారు వారికుటుంబాలుచాలా ఇబ్బందులుపడతారు. ఆర్టీసీ ఆదాయం కోసంప్రయాణికులకు ఆకట్టుకోవడానికి కొత్త బస్సులను వెయ్యాలని, ఇపుడు నంద్యాల ఆర్టీసీ ఆదాయంలో ఉంది,ఇపుడు చిన్నవ్యాపారస్తులను ఇబ్బందిపెట్టడానికి ఆర్టీసీ ఖాళీ స్థలకు టెండర్లు వేస్తున్నారు కాబట్టి మీరు కష్టాలను కూడా దృష్టిలో పెట్టుకొని అని సీపీఎం పార్టీ గా వారు కోరారు. చిన్న వ్యాపారాస్తులు రోడ్డున పడితే మాత్రం సీపీఎం పార్టీ గా ఊరుకి ఉండమని వారు అన్నారు, ఈ కార్యక్రమం లో చిన్న వ్యాపారస్తుల నాయకులు హరి , యునస్ రషీద్ మదర్ వాలి, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ప్లంబర్ సుభాన్ కు ఆర్థిక సహాయం అందజేత



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 12:
బైక్ ప్రమాదంలో గాయపడిన ప్లంబర్ సుభాన్ కుటుంబానికి తామంతా అండగా ఉన్నామని మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 10 వేల రూపాయలు అందించిన దనంద్యాల ప్లంబర్ అసోసియేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేసిన యూనియన్ కమిటీ సభ్యులుఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ స్థాపించినప్పటి నుంచి సభ్యులకు ఎటువంటి ప్రమాదాలు జరిగినా అందరం కలిసికట్టుగా వారి కుటుంబాలను ఆదుకుంటూ మనోధైర్యాన్ని కల్పిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ప్లంబర్ సుభాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్క యూనియన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ వెంకటేశ్వర్లు కార్యదర్శి కరీముల్లా ఫారుక్ నగర్ కరిముల్లా హుస్సేన్ భాష కమిటీ నెంబర్ వైట్ ప్రెసిడెంట్ గురవయ్య ఖాజా ఖాన్ కమిటీ నెంబర్మా భాష, ఖాజా హుస్సేన్, మన్సూర్, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి తల్లి బోయ వాసంతి పై హత్యాచారం హత్య చేసిన కామాంధులను ఉరితీయాలి



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జూలై 12: నందికొట్కూరు మండలం ముచుమర్రి గ్రామానికి చెందిన బోయ మద్దిలేటి ఎనిమిది సంవత్సరముల వయసు కలిగిన చిన్న కుమార్తె బోయ వాసంతి పై హత్యాచారం చేసి హత్య చేసి బాలిక శవాన్ని మాయం చేసిన కృరీరాతి కృరీరులైన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి ఉరిశిక్ష విధించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మరియు వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి వీఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మద్దూరు సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈమేరకు ఈ రోజు బి.సి సంగాల రాష్ట్ర అధ్యక్షులు దేవపూజ ధనుంజయ ఆచారి,బత్తుల లక్ష్మీ కాంతయ్య,వాల్మీకి సంగం రాష్ట్ర అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు మరియు వాల్మీకి సీనియర్ నేత బాలసంజన్న తో కలిసి ఈ రోజు ముచ్చుమర్రి గ్రామానికి వెళ్ళి బోయ వాసంతి కుటుంబ సభ్యులను ఓదార్చడమైనది.

## డిప్యుటేషన్ పై ఏపీకి తెలుగు ఐఏఎస్ కృష్ణతేజ...



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 12:
కేరళ క్యాడర్ కు చెందిన తెలుగు యువ ఐఏఎస్ అధికారి మైలవరపు కృష్ణతేజ డిప్యుటేషన్ పై ఏపీకి రానున్నారు. కృష్ణతేజ ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్నారు. ఆయన కేరళ నుంచి ఏపీకి మూడేళ్ల పాటు డిప్యుటేషన్ కు కేంద్రం తాజాగా అనుమతి మంజూరు చేసింది. కృష్ణతేజ కేరళలో సమర్థుడైన ఐఏఎస్ అధికారిగా పేరుతెచ్చుకున్నారు. విధి నిర్వహణలో ఆయన కృషికి గుర్తింపుగా 2 అంతర్జాతీయ పురస్కారాలు, 7 జాతీయ అవార్డులు వరించాయి. కాగా, డిప్యుటేషన్ పై ఏపీకి వస్తున్న కృష్ణతేజ... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించే మంత్రిత్వ శాఖల్లో పనిచేస్తారని తెలుస్తోంది. ఇటీవల ఏపీ ప్రభుత్వం కొలువుదీరినప్పుడే... పవన్ కల్యాణ్ ఓఎస్డీగా కృష్ణతేజ వస్తారంటూ ప్రచారం జరిగింది. కొన్ని వారాల కిందట కృష్ణతేజ అమరావతి వచ్చి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లను కలిశారు. ఆ క్రమంలో, కృష్ణతేజ డిప్యుటేషన్ పై ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరినట్టు తెలుస్తోంది.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

**-మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేక దృష్టి సారించండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 12:
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉపాధ్యాయులను ఆదేశించారు. శు క్రవారం నంద్యాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థినులకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. గత సంవత్సరం ఉత్తీర్ణత శాతంపై అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథక అమలుపై ప్రత్యేక దృష్టిసారించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలను విద్యార్థులకు ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. అలాగే టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. పాఠశాలలోని తాగునీటి ట్యాప్ లను పరిశీలిస్తూ శుద్ధ జలం అందిస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్స్ లోని పాఠ్యపుస్తకాలు, నోట్బుక్కులు ఇతర పరికరాలను ఖచ్చితంగా తెచ్చుకోనెలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు పద్మావతిని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థులందరూ కచ్చితంగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం పాఠశాలను గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే వంటశాలను పరిశీలించి ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీ లతో వివరాలు తెలుసుకున్నారు.

## అత్యాచారానికి గురైన చిట్టితల్లికి న్యాయం జరగాలంటే దోషులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలి

**-ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై.నాగ శేషు డిమాండ్.**



ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 12: ముచ్చుమర్రి గ్రామంలో ఈనెల ఏడవ తేదీన కిడ్నాప్ గురై అత్యాచారంహత్య భావించబడిన 9 ఏళ్ల బాలికకు న్యాయం జరగాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది అన్నారు. అనాదిగా రాష్ట్రవ్యాప్తంగా దగా పడుతున్నది మోసపోతున్నది అన్యాయానికి గురవుతున్నది హత్యలకు గురవుతున్నది బీసీలే ముచ్చు మర్రిలో బీసీ బిడ్డకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ప్రభుత్వం మరియు హోంమంత్రి అనిత తక్షణమే స్పందించాలి.అత్యాచారం చేసి కనీసం శవాన్ని కూడా కనపడకుండా చేసిన దుర్మార్గులను వెంటనే ఎన్కౌంటర్ చేయాలి. ముచ్చుమర్రి బాలిక విషయంపై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ తక్షణమే స్పందించాలి. రాక్షస ప్రభుత్వానికి చమర గీతం పాడి దుశ్శాసనపర్వం చేస్తున్న నాయకులను సమాధి చేసి రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి అఖండమైన మెజార్టీ అందించిన బీసీలకు ఈ ముచ్చుమర్రి బీసీ బిడ్డ కేసు ఒక సవాలుగా మిగులుతుంది. ముచ్చుమర్రి బీసీ బాలిక విషయంలో ముఖ్యమంత్రి హోమ్ మినిస్టర్ స్పందించి న్యాయం చేయకపోతే బీసీలకు ద్రోహం చేసిన వారు అవుతారు జాగ్రత్త. రాష్ట్రవ్యాప్తంగా 56% ఉన్న బీసీలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అందరికీ న్యాయం జరుగుతుంది అని తెలుగుదేశం పార్టీని ఆదరించారు. ప్రభుత్వాలు మారుతున్నాయి. పార్టీలు మారుతున్నాయి, నాయకులుమారుతున్నారు. గాని బీసీల ఆర్థిక రాజకీయ స్థితిగతులు మారడం లేదు. తెలంగాణలో దీపికా రెడ్డి అనే మహిళను హత్యాచారం చేసి హత్య చేస్తే దోషులైనటువంటి నలుగురిని ఎన్కౌంటర్ చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు జరిగే డివైఎఫ్ఐ రాష్ట్ర క్లాసులను జయప్రదం చేయండి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 12:
నంద్యాల పట్టణంలోని వైయస్సార్ బుడగ జంగాల కాలనీలో డివైఎఫ్ఐ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న,డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు శేఖర్లు పాల్గొన్నారు.అనంతరం డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ.. నేటి సమాజంలో సమాజాభివృద్ధికి యువశక్తి చాలా అవసరం ఉందన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలోని యువకులు మద్యం,గంజాయి, పేకాట లాంటి చెడు వ్యసనాలకు లొనవుతూ శారీరకంగా,ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అందువల్ల సమాజాభివృద్ధి కొంటుపడుతుందన్నారు. అంతేకాకుండా ఉన్నత విద్యను అభ్యసించి నిరుద్యోగులుగా మారిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు.అంతేకాకుండా ఈనెల 27 నుండి 30వ తేదీ వరకు నంద్యాల పట్టణంలో జరిగే రాష్ట్ర క్లాసులకు ప్రతి యువతి యువకులు హాజరుకావాలని వారు తెలిపారు.ఈ క్లాసులకు ముఖ్య ఉద్దేశం ఈ దేశంలో జరుగుతున్నటువంటి రాజకీయ పరిణామాలు యువత చెడిపోవడానికి ముఖ్య కారణాలు సమాజంలో జరిగే దోపిడీ దారుణాల గురించి యొక్క క్లాసులలో శిక్షణ తరగతులు నిర్వహించబోతున్నామని వారు తెలిపారు.డివైఎఫ్ఐ రాష్ట్ర క్లాసులు బోధించడానికి ప్రొఫెసర్లు,విద్యావంతులు,మేధావులు ఈ క్లాసులకు హాజరై వాళ్లు బోధిస్తారని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు ఈ క్లాసును సద్వినియోగం చేసుకొని సమాజంలో యువతీ యువకులు బాధ్యతగా మెలిగి సమాజానికి ఉపయోగపడాలని వారు తెలిపారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు సురేషు, సుంకన్న సురేంద్ర, రమణ, రాఘవ, అశోకు, కుమారు, పెద్ద హుసేని, విజయ్, శివ, సాయి, కుళ్లాయప్ప, రమణ, గోవిందులు, పాల్గొన్నారు.

## సగం వేసి వదిలివేసిన సిమెంట్ రోడ్డు తో ప్రజలు

**-గ్రామంలో ఎవరి అవసరాలకు అనుగుణంగా రోడ్డు బ్లాక్ చేసి పెట్టుకున్న వైనం.**
**-త్వరగా సిమెంట్ రోడ్డు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కోరుతున్న గ్రామస్తులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూలై 12:
నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో సిమెంట్ రోడ్డు సగం వేసి వదిలేసిన వైనం. 2024 మార్చిలో ప్రారంభించిన సిసి రోడ్డు నేటికీ పూర్తికాని వైనం. వర్షం పడితే మోకాళ్ళ లోతు వరకు నీళ్లు ఆగుతున్నాయని, తీవ్ర ఇబ్బంది పడుతున్నమని పుసులూరు గ్రామస్తులు మరియు చుట్టుపక్కల ప్రాంత గ్రామస్తులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సిమెంట్ రోడ్డు సగం వేసి వదిలేసారని పుసులూరు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహావేశాలతో ఉన్నారు. రోడ్డు ప్రారంభించి ఐదు నెలలు గడుస్తున్నా ఇంతవరకు రోడ్డు వేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్న గ్రామస్తులు. పంట పొలాల పనుల కాలం ప్రారంభం అవుతున్న సందర్భంలో కూలీలను తీసుకువెళ్లే ఆటోలు, ట్రాక్టర్ల నిరంతర రద్దీని దృష్టిలో ఉంచుకొని త్వరగా రోడ్డు వేయాలని కోరుతున్న గ్రామ ప్రజలు. ప్రతి రోజు పదుల సంఖ్యలో పాఠశాలకు వెళ్లే స్కూలు బస్సులు పుసులూరు గ్రామం గుండా ప్రయాణించాల్సి వస్తుంది. గత్యంతరం లేక స్కూల్ బస్సులు చుట్టూ తిప్పుకొని నంద్యాలకు చేరుకుంటున్నాయి. దానివల్ల పిల్లల మీద సమయాభావం పెరిగి ఇబ్బందులు పడుతున్నట్టు తల్లిదండ్రులు వాపోతున్నారు. హెవీ వెహికల్స్ కొన్నిసార్లు గ్రామంలో ఇరుక్కున్న సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు తెలియజేశారు. ముందే సగం రోడ్డుతో ఇబ్బంది పడుతుంటే గ్రామంలో కొందరు వారి అవసరాల కోసం రోడ్డును రాళ్లు పెట్టి బ్లాక్ చేసుకొని వాళ్ళ అవసరాలు తీర్చుకుంటున్నారని గ్రామస్తులు, వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని రోడ్డు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 12:
భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని 12 14 మెమోను వెంటనే రద్దుచేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ క్లైమ్లను వెంటనే డబ్బులు మంజూరు చేయాలని కొత్తగా గుర్తింపు కార్డులను ఇవ్వాలని సిఐటియు ఆఫీసులో జరిగిన సమావేశంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి బాల వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు సమావేశం నిర్వహించడం రాముడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాల వెంకట్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గత ఐదేళ్లలో నిర్మాణ రంగాన్ని సర్వనాశనం చేశాడని, ఇసుక సమస్య, సంక్షేమ పథకాల నిలుపుదల, కార్మికుల సొమ్ము తరలింపు వంటి చేయకూడని పనులు చేసి కార్మికుల కుటుంబాలను రోడ్డుపాలు చేశారని విమర్శించారు. అందుకు తగ్గ ఫలితాన్ని కూడా నేడు అనుభవిస్తున్నారని, నూతన ప్రభుత్వం తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను తిరిగి ప్రారంభిస్తూ, 1214 మెమోని తక్షణం రద్దు చేయాలని, పెండింగ్లో ఉన్న క్లయిముల పరిహారాలను తక్షణం కార్మికులకు చెల్లించాలని, గత ఐదేళ్ల కాలంలో ప్రమాద మరణాలలో , ఇతర అనారోగ్య కారణాలతో చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక నిర్ణయం అబాసుపాలు కాకుండా మధ్య దళారీ వ్యవస్థను నిర్మూలించాలని, నిర్మాణ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు సిమెంటు, ఐరన్, కలప, నిర్మాణ సామాగ్రి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. రాబోయే ఐదేళ్లలో ప్రభుత్వం నిర్మించే నిర్మాణాలన్నీ స్థానిక కార్మికులకే పని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ద్వారా కార్మిక వలసలను నిర్మూలించాలని కోరారు. కార్మికశాఖలో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేయడం ద్వారా భవననిర్మాణ కార్మికులకు మెరుగైన సర్వీసును అందించాలని కోరారు. ఈ సందర్భంగా మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ జరిగే ఆందోళనలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని, సంక్షేమబోర్డును ప్రారంభించాలని కోరుతూ ఈనెల 15వ తేదీ నంద్యాల జిల్లా కలెక్టర్ కి అలాగే రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి శ్రీ ఎన్ఎండి ఫరూక్ కి వినతి పత్రాలు సమర్పించాలని తీర్మానించారు కాబట్టి జిల్లాలో ఉన్న ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు 15వ తేదీ సోమవారం జరుగు జనరల్ బాడీ సమావేశానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు ఈ

# అల్లూరు గ్రామంలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు జూలై 12:
భారతీయ సనాతన ధర్మం ఆత్మ విజ్ఞాన మార్గమని, తానెవరో తెలుసుకుని, మృత్యు భయాన్ని తొలగించి, దేహాభిమానాన్ని తొలగించి, నేను దేహము కాదు శాశ్వతమైన పరబ్రహ్మ స్వరూపమని తెలిపేదే భారతీయ ఇతిహాసాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం, అల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభ కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై వీరం నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.సి.నాగలక్ష్మయ్య, అర్చకులు డి.చంద్రశేఖర్, జి.జయరామి రెడ్డి, యం. రత్నాకర్ రెడ్డి, జి.లక్ష్మీదేవమ్మ, వి.లక్ష్మన్న, కె.పి.నాగలక్ష్మయ్య, జి విష్ణు నాయుడు, జి.చిన్నపుల్లన్న, జి. వెంకటేశ్వర్లు, బి.వెంకటరమణ, జి. మద్దిలేటి, యం. లక్ష్మీరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కర్నూలు పశ్చిమ ప్రాంతంలో కరువు, వలసలను నిర్మూలించండి

**-గుండ్రేవుల రిజర్వాయర్,వేదవతి ఎత్తిపోతల, సిద్దేశ్వరం అలుగు నిర్మాణాలకు కృషి చేయండి.**



ఆంధ్ర ప్రగతి కర్నూలు జూలై 12:
రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు సమర్థవంతంగా పనిచేయడానికి శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించిన వివిధ చట్టబద్ధమైన విధానపరమైన నిర్ణయాల అమలుపై కార్యాచరణ చేపట్టాలని నంద్యాల జిల్లా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. డోన్ శాసనసభ్యులుగా ఎన్నికైన సందర్భంగా కోట్లను లద్దగిరిలోని ఆయన స్వగృహంలో బొజ్జా దశరథరామిరెడ్డి ఆద్వర్యంలో సమితి ఉపాధ్యక్షులు వాడాల చంద్రశేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పోలిరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు కోట్లకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు, నీటి హక్కులుపై ఇరువురు నేతలు సమగ్రంగా చర్చించారు. రాయలసీమ జిల్లాలకు నీటి పంపిణీ జరిగే ముఖద్వారమైన ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రాజెక్టులు, భవిష్యత్తులో త్రాగునీటి కొరత లేకుండా చేపట్టవలసిన రిజర్వాయర్ల నిర్మాణాలపై బొజ్జా కోట్లకు వివరించారు. తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టు ఒక లక్షా యాభై ఒక్క వెయ్యి ఎకరాలకు పూర్తిగా సాగునీరు అందించడానికి వేదవతి నది జలాలను గూల్యం నుండి ఎత్తిపోతల ద్వారా నాలుగు కి. మీ. కాలువ నిర్మాణంలో తుంగభద్ర దిగువ కాలువకు అనుసంధానం చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని బొజ్జా కోట్లను కోరారు. దీనివలన యల్ యల్ సి లోని చివరి ఆయకట్టు వరకు నీరు అందడం వలన ఈ ప్రాంతం సుభిక్షంగా వుంటుందని బొజ్జా వివరించారు. కె.సి కెనాల్ పరిరక్షణకే గాకుండా లక్షలాది ప్రజల త్రాగునీటి సమస్యను గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణం ద్వారా తీర్చవచ్చని రిజర్వాయర్ నిర్మాణానికి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేలా కృషి చేయాలని కోరారు.
ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు గారే గాకుండా యవగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ కర్నూలు పశ్చిమ ప్రాంత దయనీయ స్థితిపై వారు స్పష్టమైన హామీలను ఇచ్చారని ఆ హామీలు అమలు అయ్యేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు లపై చర్చించాలని కోట్లను కోరారు.
కృష్ణా జలాలలో అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు వున్న కర్నూలు జిల్లాలోనే కె ఆర్ ఎం బి ని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ సందర్భంగా కోట్ల ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..
డోన్ నియోజకవర్గంతో పాటుగా కర్నూలు పశ్చిమ ప్రాంత అభివృద్ధికి, గొంతెండిపోతున్న పశ్చిమ పల్లెలకు శాశ్వతంగా త్రాగునీరు అందేలాగా, వలసల నిర్మూలనకు కార్యాచరణ చేపడుతున్నానని బొజ్జాకు తెలిపారు. సాగునీటి హక్కుల అంశాలపై కోట్ల సానుకూలంగా స్పందిస్తూ వేదవతి ఎత్తిపోతల, గుండ్రేవుల రిజర్వాయర్, సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, చట్టబద్ధమైన హక్కులు అమలు తదితర విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోతానని హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా కలెక్టర్, సాగు నీటి శాఖ చీఫ్ ఇంజనీర్ కబీర్ బాషాలకు బొజ్జా దశరథ రామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా రాయలసీమ సాగు నీటి అంశాలు, చేపట్టాల్సిన నిర్మాణాలు, శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా జలాల నీటిపై రాయలసీమ హక్కుల గురించి తెలిపారు. ఈ అంశాలపై వివరణాత్మకంగా రాసిన పత్రాన్ని, “నీటి అవగాహనే రాయలసీమకు రక్ష” పుస్తకాన్ని బొజ్జా వారికి అందచేసారు.

# దళిత మహిళను ట్రాక్టర్ తో హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి.



ఆంధ్ర ప్రగతి ఆదోని జూలై 12: ఆదోని మండల పరిధిలో నాగనాథనహల్లి గ్రామంలో దళిత గుండమ్మ పొలం విషయంలో అగ్ర కులస్తులు ట్రాక్టర్ తో తొక్కించి అతి దారుణంగా చంపడం దారుణమని కెవిపియస్ మండల కార్యదర్శి బి తిక్కప్ప ఆవేదన వ్యక్తం చేశారు. హత్య గావించబడి ఆదోని ఏరియా హాస్పిటల్ లో వున్న గుండమ్మ మృతదేహాన్ని కెవిపిఎస్ ప్రతినిధి బృందం పరిశీలించి వారి కుటుంబ సభ్యుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మునిస్వామి, తిక్కప్ప మాట్లాడుతూ పొలం విషయంలో ఈ విధంగా హత్య చేయడం చాలా బాధాకరమని, హత్య చేసిన రాఘవేంద్ర రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుబ్బారెడ్డి మరియు అతని అనుచరులను వెంటనే అరెస్టు చేయించి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ గోపాల్, ప్రజా సంఘాల నాయకులు లింగన్న, తిప్పన్న, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల నుండి వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**


పి.మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

ఆంధ్ర ప్రగతి డోన్ జులై 12: 1885 సంవత్సరంలో గౌరవనీయులు శాస్త్రవేత్త శ్రీ లూయి పాశ్చర్ గారు కనుగొన్న రేబిస్ వ్యాధి యొక్క వ్యాక్సిన్ ను జూలై 6 తేదిన ఒక పిల్లాడి పై విజయవంతంగా ప్రయోగించారు. ఈ రేబిస్ వ్యాధి కుక్క కాటు వల్ల మనిషికి వస్తుంది కాబట్టి జూలై 6వ తేదిన జంతు కారక వ్యాధి నిరోధక దినోత్సవంగా పాటిస్తారు. మనకు రేబిస్ వ్యాధి, మెదడు వాపు, ఆంత్రాక్స్ మొదలగు వ్యాధులు జంతువుల నుండి వచ్చే వ్యాధులు. కావున జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. ఒక్కొక్కసారి కుక్కకాటు వలన రేబిస్ వ్యాధి బారిన పడితే ప్రాణాలతో బయటపడడం చాలా కష్టం. కాబట్టి రేబిస్ రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవటం అవసరం. అయితే ఈ వ్యాధి విషయంలోనే.. అది శరీరంలో ప్రవేశించిన తర్వాత కూడా దానిని సమర్థంగా అడ్డుకునే టీకాలు సకాలంలో వేయిస్తే రేబిస్ రాకుండా చూసుకోవడం సాధ్యమేనని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. కాబట్టి జంతువుల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలి. పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి. మనిషి ఇష్టంగా పెంచుకునే జంతువు కుక్క. కావునా ఏ ఇంటి ముందు చూసినా మొదట శునకమే కనిపిస్తుంది. ఇంటి కాపలాకోసం, సరదాగా దానితో గడపడంకోసం కుక్కలను ఇష్టంగా పెంచుతారు. కుక్కలకు సకాలంలో టీకాలు ఇప్పించకపోతే అవి కరిస్తే రేబిస్ వ్యాధిబారిన పడి చనిపోయే ప్రమాద ముందని వైద్యులు హెచ్చరిస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. కుక్క నోటి నుంచి వచ్చే లాలాజలం (జొల్లు) నీరులాంటి పదార్థం చాలా ప్రమాదకరమైంది. కుక్క కరిచిన వెంటనే సబ్బుతో శుభ్రంగా కడగాలి. ఆవెంటనే సమీపంలోని ఆసుపత్రిలో టీకాలు వేయించుకోవాలి. కుక్క కరిచిన రక్తం రాకున్నా విధిగా టీకా వేయించుకోవాలి. కుక్క కరిస్తే యాంటీరేబీస్ టీకా వేయించుకోవాలి. సరైన చికిత్స చేయించుకోని పక్షంలో ప్రాణాలకు ముప్పు ఉంటుందని గ్రహించాలి. కుక్క కాటుకు గురైన జంతువుల మాంసం వండుకొని తినడం మూలాన కూడా రేబిస్ వ్యాధికి గురవుతున్నారని వైద్యులు తెలిపారు. కుక్క కాటుకు గురైన ఆవు, గేదె, మేక, గొర్రెల పాలు త్రాగడం కూడ హానికరమని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

# చిన్నారి వాసంతి అత్యాచార ఘటన దోషులను కఠినంగా శిక్షించాలి

**-వాసంతి ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ ప్రదర్శన.**
**-ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు,**



ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 12:
చిన్నారి వాసంతి అత్యాచార ఘటన దోషులను కఠినంగా శిక్షించాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు,మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి జయరాం అన్నారు. శుక్రవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని మెట్టలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, చనిపోయిన వాసంతి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నంద్యాల జిల్లా , పగిడ్యాల మండలం, ముచ్చుమర్రి గ్రామానికి చెందిన చిన్నారి వాసంతిని ఆటలాడుతుండగా, ఎత్తుకెళ్లి అత్యాచారం చేసి, చంపి శవాన్ని కూడా కనబడకుండా చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని, రాష్ట్ర ప్రభుత్వం వాసంతి కుటుంబానికి అండదండలుగా నిలవాలని తెలిపారు. నేటి సమాజంలో ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు పిల్లలని చదివించుటకు కూడా బయటకు పంపడానికి భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని, రోజు రోజుకు ప్రసార మాధ్యమాలలో పెరిగిపోతున్నవిష సంస్కృతి, అశ్లీలత చిత్రాలు మరియు మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడిపోవడం వాటిని అరికట్టడంలో, ప్రభుత్వాలు తగిన శ్రద్ధపెట్టకపోవడమే అని అన్నారు. అలాగే బాల్యం నుండి విద్యాబుద్ధులు నేర్పడం, సోదర భావం పెంపొందించడం, సాటి మనిషిని గౌరవించే సాంప్రదాయ విలువలు తగ్గిపోవడం ప్రధాన కారణం అన్నారు. కావున బాల్య విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు నేర్పే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధతీసుకోవాలని, అందుకు తల్లిదండ్రులు, ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహాన్ని అందించాలని ఉన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కోటకొండ భాష, మద్దిలేటి, సిపిఎం నాయకులు మద్దిలేటి, డివైఎఫ్ఐ నాయకులు నాగార్జున, రైతులు బాల మద్దయ్య , రామకృష్ణ, గ్రామ మహిళలు,మహాలక్ష్మి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.